నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం ఆగస్ట్ 8 2025
suryachitramagazine@gmail.com









# సినీ కార్మికుల వేత(నా)లు



సినీ ఇండస్ట్రీలో వరుస సంక్షోభాలు ఎదరవుతున్నాయి. మొన్నటిదాకా ప్రొడ్యూసర్లు, థియేటర్ యజమానుల వివాదం నడిచింది. ఇండస్ట్రీ పెద్దలంతా దీనిపై చర్చించాల్సి వచ్చింది. తాజాగా 30శాతం వేతనాలు పెంచాలని పట్టుబడుతోంది సినీ కార్మిక ఫెడరేషన్. అయితే, తెగేదాకా లాగితే ఏమవుతుందో ప్రాక్టికల్‌గా చూపిస్తామంటున్నారు ప్రొడ్యూసర్స్. సాఫ్ట్‌వేర్ శాలరీలిస్తున్నా ఈ గొంతెమ్మ కోరికలేంటంటూ.. మ్యాటర్‌ని సీరియస్‌గా తీసుకున్నారు. ఎవరితో ఎలా పనిచేయించుకోవాలో తమకు బాగా తెలుసని చెప్పడమే కాదు చేతల్లో చూపిస్తున్నారు. తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ ఓ అడుగు ముందుకు వేసి అనుభవం, ప్రతిభ కలిగిన వారికి మంచి అవకాశాలు కల్పిస్తామంటూ.. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆహ్వానిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది.

# సినీ కార్మికుల వేత(నా)లు

సినిమాటోగ్రాఫీ, ఎడిటింగ్, మేకప్, అర్ట్, పొడక్షన్ సహా అనేక విభాగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది. రేపోమాపో తమ డిమాండ్లకు నిర్మాతలు అంగీకరించి తమ దారికి రాక తప్పదని ధీమాతో ఉన్న ఫెడరేషన్‌కు ఈ నిర్ణయం ఊహించని షాక్‌లాంటిది. ఈ వివాదంలో తెలుగు ఫిలిం ఛాంబర్ ఒక కీలక ప్రకటనను విడుదల చేసింది. మీడియాకు విడుదల చేసిన ఒక లేఖ ద్వారా, ప్రస్తుత పరిస్థితుల్లో వేతనాల పెంపు చిన్న నిర్మాతలకు ఆమోద యోగ్యం కాదని, ఇది పరిశ్రమకు మరింత నష్టం కలిగిస్తుందని ఛాంబర్ స్పష్టం చేసింది.

## ఎవరి వాదన కరెక్ట్

మిగతా రాష్ట్రాల సినిమా ఇండస్ట్రీలకంటే టాలీవుడ్‌లో వేతనాలిస్తున్నామని కార్మికశాఖ దృష్టికి తీసుకెళ్లారు టాలీవుడ్ ప్రొడ్యూసర్స్. అయితే మూడేళ్లకో సారి 30శాతం వేతనాలు పెంచుతామన్న హామీని నిలబెట్టుకోవాల్సిందేనంటోంది తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఫెడరేషన్. 30శాతం వేతనాల పెంపు తమకు భారమంటున్నారు నిర్మాతలు. కానీ 2022లో దిల్‌రాజు సమక్షంలోనే ఈ ఒప్పందం కుదిరిందంటున్నారు సినీ కార్మికులు. జూన్‌లోనే గడువు ముగిసిందని, నాలుగుసార్లు లేఖలు రాసినా ఎలాంటి స్పందనా లేదన్నారు.

## మధ్యలో మరో వ్యక్తి

తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ షూటింగ్స్ బంద్‌కి పిలుపునివ్వటంతో సెట్స్‌పై ఉన్న మూవీ షూటింగ్స్ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. షూట్ ఆగిపోవడంతో ఖర్చులు మరింత పెరుగుతాయి. సంబంధిత నటుల కాల్షీట్లు వృధా అవుతాయి, సినిమా సామాగ్రితో పాటు తదితర పనులకు అద్దెలు కూడా అదనపు భారంగా మారుతాయి.

## యూనియన్ల డిమాండ్లపై ఫిలిం ఛాంబర్ అసంతృప్తి

తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఇప్పటికే అనేక ఇబ్బందులను ఎదుర్కొంటోందని తెలుగు ఫిలిం ఛాంబర్ తన లేఖలో పేర్కొంది. ఇటువంటి సమయంలో, కార్మిక శాఖ కమిషనర్ మార్గదర్శకత్వంలో సామరస్యపూర్వక పరిష్కారం కోసం చర్చలు జరుగుతున్నప్పటికీ, ఫెడరేషన్ కమిషనర్ మాటను ధిక్కరించి ఆగస్టు 3, 2025న ఒక నిర్ణయం తీసుకుందని ఛాంబర్ ఆరోపించింది. ఆ నిర్ణయం ప్రకారం, ఆగస్టు 4, 2025 నుండి 30% వేతనాలు పెంచాలని, ప్రొడ్యూసర్ నుండి సంబంధిత కన్ఫర్మేషన్ లెటర్ ఇచ్చిన వారికి మాత్రమే, ఆ లెటర్ ఫెడరేషన్ ద్వారా యూనియన్లకు తెలియ చేసిన తర్వాతే విధులకు వెళ్లాలని నిర్ణయించడం "చాలా బాధాకరం'' అని ఛాంబర్ అభిప్రాయపడింది. ఇది నిజాయితీతో కూడిన చర్చల స్ఫూర్తిని దెబ్బతీస్తుందని పేర్కొంది. చిన్న నిర్మాతలు భరించలేని స్థాయిలో వేతనాలు పెంచాలని యూనియన్లు డిమాండ్ చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, ఆ పెంపును వారు భరించే స్థితిలో లేరని ఫిలిం ఛాంబర్ స్పష్టం చేసింది. ప్రతి చిన్న నిర్మాత ఈ పెంపుదలకు వ్యతిరేకంగా ఉన్నారని కూడా గమనించాలని సూచించింది. అందువల్ల, ప్రస్తుత పరిస్థితుల్లో భరించలేని ఈ పెంపును నిర్మాతలందరూ ఏకగ్రీవంగా వ్యతిరేకించినట్లు తీర్మానం చేసింది.




## కనీస వేతనాలు, సీసీఐ నిబంధనలు:

కార్మిక శాఖ కమిషనర్ స్పష్టతనిస్తూ, కనీస వేతనాల చట్టం ప్రకారం, కనీస వేతనాలు చెల్లించే ఏ కార్మికుడిని అయినా నియమించుకునే హక్కు నిర్మాతలకు ఉందని తెలిపారు. అంతేకాకుండా, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కూడా నిర్మాతల స్వయంప్రతిపత్తిని సమర్థిస్తూ ఒక ఉత్తర్వును జారీ చేసిందని, ఫెడరేషన్ల ఒత్తిడి, పోటీని నిరోధించే పద్ధతులను ఖండిస్తూ అలాంటి నిబంధనలను అమలు చేయకుండా నిరోధించిందని ఛాంబర్ గుర్తు చేసింది. కాస్ట్ ఆఫ్ లివింగ్ విషయంలో ఇతర మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో తక్కువగా ఉన్నప్పటికీ, అన్ని యూనియన్ల వారికి ఎక్కువ వేతనాలు చెల్లించడం జరుగుతుందని ఫిలిం ఛాంబర్ తెలిపింది. ఇతర రాష్ట్రాల చలన చిత్ర పరిశ్రమలో ఇచ్చే వేతనాల కంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పని చేసే కార్మికులకు అధిక వేతనాలు చెల్లిస్తున్నామని వివరించింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో, తెలుగు ఫిలిం ఛాంబర్ ఏకగ్రీవంగా ఒక ముఖ్యమైన తీర్మానం చేసింది. దీని ప్రకారం.. నిర్మాతలు ఎవరైతే నైపుణ్యం కలిగిన కార్మికులు తామివ్వగలిగే వేతనానికి పనిచేస్తారో, వారు ఏ యూనియన్‌లో ఉన్నా లేకపోయినా వారితో షూటింగ్స్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఎంతోమంది ఔత్సాహిక నిపుణులు/కార్మికులు ఇండస్ట్రీలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, యూనియన్లలో సభ్యత్వం కోసం లక్షలాది రూపాయలు డిమాండ్ చేస్తూ వారి ప్రవేశానికి సదరు యూనియన్లు అవరోధం కలిగిస్తున్నాయని ఛాంబర్ ఆరోపించింది.

మరోవైపు, "ఇది ఎంతో మంది నైపుణ్యవంతులైన కార్మికుల పొట్ట కొట్టడమే" అని ఛాంబర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రతి ప్రాజెక్టు అవసరాలు, వ్యక్తుల సామర్థ్యాల ఆధారంగా కార్మికులతో కలిసి పనిచేసే పూర్తి స్వేచ్ఛ నిర్మాతలకు ఉంటుందని స్పష్టం చేసింది. ఎవరైనా ఔత్సాహిక నిపుణులు/కార్మికులు సినీ రంగంలో పనిచేయాలంటే, వారితో పని చేయించుకోవడానికి నిర్మాతలందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. దీనికి లక్షలాది రూపాయలు సభ్యత్వం కోసం కట్టాల్సిన పని లేదని ఛాంబర్ తేల్చి చెప్పింది.




3వ పేజీలో...

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం ఆగస్ట్ 8 2025


TOLLYWOOD MOVIE CLUB .com

**2వపేజీ తరువాయి...**

"నైపుణ్యం ఉన్న కార్మికునికి పని కల్పించడమే మా ధ్యేయం" అని ఛాంబర్ ప్రకటించింది. తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి పరిశ్రమలోని అనేక రంగాలలో పని చేసే కళాకారులు, సాంకేతిక నిపుణులు, ఇతర భాగస్వాములతో కలిసి పని చేస్తూ ఒక సానుకూల నిర్ణయం వైపు కృషి చేస్తుందని కె.యల్. దామోదర్ ప్రసాద్ పేర్కొన్నారు. "నిర్మాత లేనిదే సినిమా పరిశ్రమ లేదు. మన ఫిలిం ఇండస్ట్రీ మనుగడ కోసం నిర్మాత శ్రేయస్సు అతి ముఖ్యమైన విషయం అని కార్మిక సంఘాలు మరొక్కసారి గుర్తించాలి" అంటూ ఆయన విజ్ఞప్తి చేశారు.

### ఇదేం పద్దతి..?

సినీ కార్మికుల సమ్మె తీవ్రం వేతనాలను పెంచాలని

30శాతం వేతనాలను పెంచాలంటూ గత నాలుగు నెలలుగా ఫిల్మ్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంటే సమయం ఇవ్వాలంటూ కాలయాపన చేశారని కార్మికులు ఆరోపించారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న 12 సినిమాలకు సంబంధించిన నిర్మాతలు వేతన పెంపుకు అంగీకరించగా, మైత్రీ మూవీస్ సంస్థ మాత్రం ససేమిరా అంటూ మొండికేసిందనీ, పైగా ఫెడరేషన్‌కు చెందిన కార్మికులను కాకుండా బయటి ప్రాంతాలనుంచి కార్మికులను తెచ్చి షూటింగ్ కొనసాగించడం దారుణమని ఆరోపించారు. మైత్రీ మూవీస్‌కు చెందిన 6 సినిమాల కోసం పనిచేసిన ఫెడరేషన్ కార్మికులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సుమారు 2గంటలపాటు ఆందోళన అనంతరం ఫెడరేషన్

సినిమాలో వేలాది మంది పని చేస్తేనే సినీ పరిశ్రమ మనుగడ ఉంటుంది. ఏ ఒక్కరూ లేకున్నా చిన్న సినిమాలతోపాటు పెద్ద సినిమాలు విడుదల కావు. సినిమా నిర్మాణంలో అత్యంత కీలక పాత్ర పోషించేది కార్మికులు మాత్రమే. అలాంటి కార్మికుల విషయంలో తెలుగు ఫిలిం ఛాంబర్ సంచలన నిర్ణయం తీసుకుంది. వారికి సంబంధించిన వేతనాల పెంపుపై చేదు కబురు వినిపించింది. అడిగినంత కాకుండా అత్యంత తక్కువ శాతం పెంచుతామని ప్రకటించడం సంచలనం

మాత్రమే హాజరవుతామని స్పష్టం చేశారు.

### మళ్లీ రగడ

సినీ పరిశ్రమలో మరో రగడ రాజుకుంది. తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ఆంధ్రా వర్సెస్ తెలంగాణగా వివాదం ఏర్ప డింది. నిర్మాతల మండలి లోపలికి చొచ్చుకుని పోయేం దుకు తెలంగాణవాదులు ప్రయత్నించారు. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసు కుంది. ఆంధ్రా గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఫిలిం ఛాంబర్ సెక్రటరీ ప్రసన్న కుమార్‌తో ప్రముఖ

## కనీస వేతనాలు, సీసీఐ నిబంధనలు:

**కార్మిక శాఖ కమిషనర్ స్పష్టతనిస్తూ, కనీస వేతనాల చట్టం ప్రకారం, కనీస వేతనాలు చెల్లించే ఏ కార్మికుడిని అయినా నియమించుకునే హక్కు నిర్మాతలకు ఉందని తెలిపారు. అంతేకాకుండా, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కూడా నిర్మాతల స్వయంప్రతిపత్తిని సమర్థిస్తూ ఒక ఉత్తర్వును జారీ చేసిందని, ఫెడరేషన్ల ఒత్తిడి, పోటీని నిరోధించే పద్ధతులను ఖండిస్తూ అలాంటి నిబంధనలను అమలు చేయకుండా నిరోధించిందని ఛాంబర్ గుర్తు చేసింది. కాస్ట్ ఆఫ్ లివింగ్ విషయంలో ఇతర మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో తక్కువగా ఉన్నప్పటికీ, అన్ని యూనియన్ల వారికి ఎక్కువ వేతనాలు చెల్లించడం జరుగుతుందని ఫిలిం ఛాంబర్ తెలిపింది. ఇతర రాష్ట్రాల చలన చిత్ర పరిశ్రమలో ఇచ్చే వేతనాల కంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పని చేసే కార్మికులకు అధిక వేతనాలు చెల్లిస్తున్నామని వివరించింది.**



డిమాండ్ చేస్తున్న తెలుగు ఫిలిం ఫెడరేషన్‌కు చెందిన 24 క్రాఫ్ట్స్ కార్మికులను పక్కన పెట్టి ఇతర రాష్ట్రాల నుంచి తీసుకువచ్చిన కార్మికులతో షూటింగ్ నిర్వహిస్తున్న వ్యవహారంతో జూబ్లీహిల్స్‌లోని అన్నపూర్ణ స్టూడియోవద్ద సోమవారం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.

### సినీ కార్మికుల సమ్మె తీవ్రం

'ఉస్తాద్‌భగత్‌సింగ్' షూటింగ్ అడ్డగింత కార్మికుల వేతనాలు 30శాతం తెలుగు చిత్ర పరిశ్రమలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఫెడరేషన్ కోర్కెలు చిన్న నిర్మాతల నడ్డి విరిచేలా ఉన్నాయంటూ సోమవారం ఫిల్మ్ ఛాంబర్ మండిపడింది. ఈ వివాదం కారణంగా సోమవారం జరగాల్సిన అల్లరి నరేష్ కొత్త సినిమా ప్రారంభోత్సవం వాయిదా పడింది. హైదరాబాద్ అన్నపూర్ణ ఏడెకరాల్లో జరుగుతున్న పవన్‌కల్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా షూటింగ్‌ని అడ్డుకుంటూ సోమవారం సినీ కార్మిక సంఘాలు ఘర్షణకు దిగాయి. ఈ సమస్యపై సామరస్య పూర్వక పరిష్కారం కోసం కార్మికశాఖ కమీషనర్ ఆధ్వర్యంలో ప్రస్తుతం జరుగుతున్న చర్చల పర్యావ సానం ఎలా ఉంటుందో వేచి చూడాలి.

ప్రతినిధులతో చర్చలకు పిలవడంతో ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.

### కార్మికుల వేతన పెంపును వ్యతిరేకించిన టీఎఫ్‌సీసీ

సినీ కార్మికుల వేతన పెంపును నిర్మాతలంతా వ్యతిరేకించారని తెలియజేస్తూ సోమవారం టీఎఫ్‌సీసీ (తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్) ఓ ప్రకటన విడుదల చేసింది. 'సామరస్యపూర్వక పరిష్కారం కోసం కార్మికశాఖ కమీషనర్ మార్గదర్శకత్వంలో చర్చలు జరుగుతున్న వేళ, లేబర్ కమీషనర్ మాటలను ధిక్కరిస్తూ ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నిర్ణయం తీసుకోవడం చాలా బాధాకరం. చిన్న నిర్మాతలు భరించలేని స్థాయిలో వేతనాలు పెంపును యూనియన్స్ డిమాండ్ చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. కనీస వేతన చట్టం ప్రకారం.. ఏ కార్మికుడినైనా నియమించుకునే హక్కు నిర్మాతలకు ఉంది.

### ఐదు శాతమే పెంపు?

సినీ పరిశ్రమలో వారు లేనిది ఒక్క పనీ కూడా జరగదు. అలాంటి కార్మికుల విషయంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ సంచలన నిర్ణయం తీసుకుంది. అతి తక్కువగా వేతనాలు పెంచుతామని ప్రకటించి కార్మికుల్లో ఆగ్రహానికి తెరలేపింది. తెలుగు చిత్ర

రేపుతోంది.

నిజానికి, చిత్ర పరిశ్రమలో తమ వేతనాల పెంపు కోసం ఫిలిం ఛాంబర్‌ను కార్మికులు అభ్యర్థించారు. అయితే ఫిలిం ఛాంబర్ మాత్రం కార్మికుల డిమాండ్ కాకుండా 5 శాతం మాత్రమే పెంచుతామని తేల్చి చెప్పింది. ఈ సందర్భంగా సాధ్యం కాని నిబంధ నలను ఫిల్మ్ ఛాంబర్ విధించింది. ఇప్పటికే మూడేళ్లుగా వేతనాలు పెంచకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో అతి తక్కువ శాతం వేత నాలు పెంచుతామని ప్రకటించడంతో కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ వేతనాలు పెంచాలని తెలుగు ఫిల్మ్, డిజిటల్, వెబ్ సిరీస్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు కోరుతున్నారు. కార్మికులు కష్టం అర్థం చేసుకోవాలని ఆ సంఘం నాయకులు విజ్ఞప్తి చేస్తు న్నారు. వేతనాలు పెంచకపోతే ఆగష్టు 1వ తేదీ నుంచి విధులకు హాజరుకాకుండా నిరసన చేస్తామని కార్మిక సంఘం నాయకులు తేల్చి చెప్పారు. వేతనాలు పెంచి ఇచ్చిన వారి విధులకు

కవి పాశం యాదగిరి వాగ్వాదానికి దిగారు. తెలంగాణకు చెందిన పైడి జయరాజ్ ఫొటో చిన్నదిగా పెట్టారని.. అదికూడా ఓ హీరోయిన్ ఫొటో కింద పెట్టారంటూ తెలంగాణ వాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక ఫిలిం ఛాంబర్‌లో ప్రఖ్యాత రచయిత, జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత సినారే ఫొటో ఎందుకు లేదని తెలంగాణ వాదులు నినదించారు. వెంటనే తెలంగాణ కళాకారులకు ఫిలిం ఛాంబర్‌లో గౌరవం ఇవ్వాలని.. ఇకపై తెలంగాణ ప్రాధాన్య సినిమాలు తీయాలని ప్రముఖ కవిత పాశం యాదగిరి డిమాండ్ చేశారు. అయితే పోలీ సులు అక్కడకు చేరుకుని సముదాయించి వివాదం తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.






# ఈ వారం ఓటీటీల్లోకి ఏకంగా 22 సినిమాలు

మరో వారం వచ్చేసింది. ఈసారి థియేటర్లలో బకాసుర రెస్టారెంట్, రాజుగాని సవాల్, భళారే సిత్రం లాంటి తెలుగు సినిమాలతో పాటు కన్నడలో రీసెంట్ బ్లాక్‌బస్టర్ 'సు ఫ్రమ్ సూ' చిత్రాన్ని ఈ వీకెండే రిలీజ్ చేయబోతున్నారు. మరోవైపు ఓటీటీల్లోనూ 20కి పైగా కొత్త చిత్రాలు-వెబ్ సిరీసులు స్ట్రీమింగ్ కాబోతున్నాయి. ఓటీటీల్లో రిలీజయ్యే సినిమాల విషయానికొస్తే.. ఓహో ఎంథన్ బేబీ, పరందు పో, మామన్, నడికర్ లాంటి డబ్బింగ్ సినిమాలతో పాటు అరేబియా కడలి, మోతెవరి లవ్ స్టోరీ తదితర తెలుగు వెబ్ సిరీసులు ఉన్నంతలో ఆసక్తి రేపుతున్నాయి. వీటితో పాటు ఈ వీకెండ్‌లో 'జూనియర్' కూడా రావొచ్చనే టాక్ వినిపిస్తోంది. ఈ వారం (ఆగస్టు 4 నుంచి 10 వరకు) డిజిటల్ స్ట్రీమింగ్ లో చాలా సినిమాలు, సిరీస్ లు రాబోతున్నాయి. ఇందులో తెలుగుతో సహా ఇతర భాషలకు సంబంధించినవి కూడా ఉన్నాడు. లవ్ స్టోరీ, స్పై థ్రిల్లర్, పొలిటికల్ డ్రామా, సర్వైవల్ థ్రిల్లర్ ఇలా డిఫరెంట్ జోనర్ల సినిమాలు, సిరీస్ లు వచ్చేస్తున్నాయి. ఓటీటీలో రిలీజ్ కాబోతున్న సినిమాల విషయానికొస్తే.. ఈ వారం దాదాపుగా 22 సినిమాలు ఓటీటీలోకి రాబోతున్నాయి. ఈ వారం ఆసక్తికర సినిమాలు ఎక్కువగానే స్ట్రీమింగ్‌కు రాబోతున్నాయి. ఓహో ఎంథన్ బేబీ, పరందు పో, మామన్, నడికర్ లాంటి డబ్బింగ్ సినిమాలతో పాటు అరేబియా కడలి, మోతెవరి లవ్ స్టోరీ తదితర తెలుగు వెబ్ సిరీసులు ఉన్నంతలో ఆసక్తి రేపుతున్నాయి. వీటితో పాటుగా మరికొన్ని స్ట్రీమింగ్ కు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది.

## మోతెవరి లవ్ స్టోరీ

తెలంగాణ మట్టి వాసనను చాటే స్వచ్ఛమైన కామెడీ లవ్ స్టోరీ 'మోతెవరీ లవ్ స్టోరీ'. ఇక్కడ మనషుల్లోని ప్రేమను, అనుబంధాలను, పల్లెటూరి వాతావంణాన్ని ఈ సిరీస్‌లో చూసే అవకాశం ఉంది. జీ5 ఓటీటీలో ఆగస్టు 8 నుంచి ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. మై విలేజ్ షో యూట్యూబ్ ఛానెల్‌తో ఫేమస్ అయిన అనిల్ జీల ఇందులో హీరోగా నటించాడు. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సిరీస్ అందుబాటులోకి రానుంది.

## మయసభ

తెలుగు రాష్ట్రాల్లోని ఇద్దరు దిగ్గజ రాజకీయ నాయకుల కథ ఆధారంగా తెరకెక్కిన సిరీస్ అని అందరూ చెప్పుకుంటున్న 'మయసభ' కూడా ఈ వారమే రాబోతోంది. దివంగత వైఎస్సార్, ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల కథనే ఇది అని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఈ పొలిటికల్ డ్రామా సోనీ లివ్ లో ఆగస్టు 7 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇందులో ఆది పినిశెట్టి, చైతన్య రావు లీడ్ రోల్స్ ప్లే చేశారు.

## సలాకార్

స్పై థ్రిల్లర్లకు ఓటీటీలో సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఇలాంటి సినిమాలు, సిరీస్ లను అందించడంలో జియోహాట్‌స్టార్ ముందే ఉంటుంది. ఇప్పటికే స్పెషల్ ఓపీఎస్ సీజన్ 2 ఆ ఓటీటీలో దుమ్ము రేపుతోంది. ఇక ఇప్పుడు బాలీవుడ్ హాట్ బ్యూటీ మౌనీ రాయ్ లీడ్ రోల్ లో స్పై థ్రిల్లర్ 'సలాకార్' రాబోతోంది. ఈ హిందీ మూవీ ఆగస్టు 8 నుంచి జియోహాట్‌స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది.

## అరేబియా కడలి

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా వచ్చిన తండేల్ మూవీ బాక్సాఫీస్ ను షేక్ చేసింది. ఇప్పుడు అలాంటి కథతోనే ఓటీటీలో వెబ్ సిరీస్ రాబోతుంది. 'అరేబియా కడలి' టైటిల్‌తో వస్తున్న ఈ సిరీస్ ఆగస్టు 8 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంటుంది. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ రిలీజ్ అవుతుంది. ఇందులో సత్యదేవ్ హీరో.

## ఓహో ఎంతన్ బేబీ

తమిళ రొమాంటిక్ కామెడీ సినిమా 'ఓహో ఎంతన్ బేబీ' కూడా ఈ వారమే డిజిటల్ స్ట్రీమింగ్‌కు రానుంది. తమిళంలో సూపర్ హిట్ గా నిలిచిన ఈ మూవీ ఆగస్టు 8 నుంచి నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతుంది. తెలుగులోనూ ఈ ఫిల్మ్ ఆడియన్స్ ను అలరించేందుకు సిద్ధమవుతుంది.

## నెట్‌ఫ్లిక్స్‌లోకి మరో స్పై యాక్షన్ థ్రిల్లర్ వెబ్ సిరీస్

నెట్‌ఫ్లిక్స్‌లోకి మరో స్పై యాక్షన్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ రాబోతోంది. ఈ సిరీస్ ట్రైలర్ ను సోమవారం (ఆగస్ట్ 4) మేకర్స్ రిలీజ్ చేశారు. పాకిస్థాన్ లో ఇండియన్ ఏజెంట్ ఓ డేంజరస్ మిషన్ ను కళ్లకు కట్టే వెబ్ సిరీస్ ఇది. స్పై యాక్షన్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ అంటే ఇష్టపడతారా? అయితే మీ కోసమే ఈ ఇండిపెండెన్స్ డే కోసం ఓ సరికొత్త సిరీస్ రాబోతోంది. నెట్‌ఫ్లిక్స్ లోకి అడుగుపెట్టనున్న ఈ వెబ్ సిరీస్ పేరు సారే జహాన్ సే అచ్చా. ప్రతీక్ గాంధీ లీడ్ రోల్లో నటించిన ఈ సిరీస్ ట్రైలర్ సోమవారం (ఆగస్ట్ 4) రిలీజైంది.

## సారే జహాన్ సే అచ్చా ట్రైలర్

నెట్‌ఫ్లిక్స్ స్పై యాక్షన్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ సారే జహాన్ సే అచ్చా ట్రైలర్ వచ్చేసింది. ఆగస్ట 13 నుంచి స్ట్రీమింగ్ కానున్న ఈ సిరీస్ ట్రైలర్ తోనే అంచనాలు పెంచేసింది. పాకిస్థాన్ న్యూక్లియర్ మిషన్ ను ఆపడానికి ప్రయత్నించే ఓ ఇండియన్ స్పై చుట్టూ తిరిగే సిరీస్ ఇది. ఈ సిరీస్ 1970ల నేపథ్యంలో సాగుతుంది. ప్రతీక్ గాంధీ, తిలోతమా షోమ్, కృతికా కామ్ర, సన్నీ హిందుజా నటించిన ఈ సిరీస్‌పై ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తి ఉంది. 'సారే జహాన్ సే అచ్చా' ట్రైలర్‌లో ప్రతీక్ గాంధీ పోషించిన రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (R&AW) ఏజెంట్ విష్ణు శంకర్, శత్రు దేశమైన పాకిస్తాన్‌లో ఒక ప్రమాదకరమైన మిషన్‌పై వెళ్లడం చూడొచ్చు. 1970ల సంక్షుభిత కాలంలో పాకిస్థాన్ చేపట్టబోయే ఒక ప్రమాదకర మిషన్ ప్రపంచ అణు యుద్ధానికి దారి తీయవచ్చన్నట్లుగా ఇందులో చూపించారు. ఇలాంటి సమయంలో ఇండియన్ రా, పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ మధ్య ఓ భయంకరమైన వ్యూహాత్మక గేమ్ మొదలవుతుంది. ఇందులో భాగంగా ఇండియన్ ఏజెంట్ విష్ణు శత్రు దేశంలోకి అడుగుపెడతాడు. పాకిస్థాన్ చేపట్టబోయే న్యూక్లియర్ మిషన్ ను అడ్డుకోవడమే అతని పని. ఇందులో అతడు విఫలమైతే చివరి ప్రపంచ యుద్ధం తప్పదన్న హెచ్చరికను ఈ ట్రైలర్లో చూడొచ్చు.

## మందు కోసం చోరీ చేసే ఇద్దరు తాగుబోతుల కథ

తెలంగాణ బ్యాక్‌డ్రాప్ లో వచ్చిన మరో కామెడీ మూవీ బద్మాషులు. ఈ ప్రాంతంలోని ఓ తిట్టునే మూవీ టైటిల్ గా తీసుకొచ్చారు. ఈ ఏడాది జూన్ లో రిలీజైన ఈ మూవీ ఇప్పుడు రెండు నెలల తర్వాత ఓటీటీలోకి వస్తోంది. ఈటీవీ విన్ ఓటీటీ ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్ చేయనుంది. ఆ వివరాలు చూడండి.

## బద్మాషులు ఓటీటీ రిలీజ్ డేట్

తెలంగాణ బ్యాక్‌డ్రాప్ లో వచ్చిన కామెడీ మూవీ బద్మాషులు డిజిటల్ ప్రీమియర్ కు సిద్ధమైంది. ఈ సినిమాను శుక్రవారం (ఆగస్ట్ 8) నుంచి ఈటీవీ విన్ ఓటీటీ స్ట్రీమింగ్ చేయబోతోంది. ఈ విషయాన్ని ఆ ఓటీటీ మంగళవారం (ఆగస్ట 5) తన ఎక్స్ అకౌంట్ ద్వారా వెల్లడించింది. "ఫన్, ఫ్రెండ్షిప్, ఫుల్ కామెడీ.. బద్మాషులు ఆగస్ట్ 8 నుంచి ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కానుంది" అనే క్యాప్షన్‌తో ఈ విషయం తెలిపింది. జూన్ 6న థియేటర్లలో రిలీజైన ఈ మూవీకి ఓ మోస్తరు రెస్పాన్స్ రాగా.. రెండు నెలల తర్వాత ఓటీటీలోకి అడుగుపెడుతోంది.

తెలంగాణ బ్యాక్ డ్రాప్‌లో ఇద్దరి ఫ్రెండ్స్ నేపథ్యంలో సాగే కామెడీ డ్రామా ఈ బద్మాషులు. శంకర్ చేగూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రలు పోషించారు. తెలంగాణలోని కోతులగూడెంలో జరిగిన కథగా దీనిని తెరకెక్కించారు. ఆ ఊళ్లో ఉండే ఇద్దరు స్నేహితులు తాగుడుకు బానిసవుతారు. వీళ్లను ఊళ్లో వాళ్లు బద్మాషులు అని తిడుతూ ఉంటారు. ఓ రోజు తాగేందుకు డబ్బులు లేక స్కూల్ పెన్సింగ్ వైర్ దొంగతనం చేసి పోలీసులకు దొరికిపోతారు. అయితే అదే స్కూల్లో తర్వాత కనిపించకుండా పోయిన ఓ కంప్యూటర్ చోరీ కేసు కూడా వీళ్ల మెడకే చిక్కుకుంటుంది. దీని నుంచి వాళ్లు బయటపడతారా? లేదా? తర్వాత వీళ్ల పరిస్థితి ఏమవుతుంది అనేది ఈ బద్మాషులు మూవీలో చూడొచ్చు. సినిమా మొత్తం కామెడీ ట్రాక్ తోనే నడిపించారు. అయితే క్లైమ్యాక్స్ లో ఓ సందేశం ఇవ్వడం బాగుంది. సాధారణంగా ఇలాంటి సినిమాలకు థియేటర్లలో పెద్దగా రెస్పాన్స్ రాకపోయినా ఓటీటీలో సక్సెస్ అవుతుంటాయి. మరి ఈ బద్మాషులు కూడా ఈటీవీ విన్ ఓటీటీలో అలాంటి సక్సెస్ సాధిస్తుందేమో చూడాలి.

## ఈ వారం ఓటీటీల్లో రిలీజయ్యే మూవీస్

### అమెజాన్ ప్రైమ్

అరేబియా కడలి (తెలుగు సిరీస్) - ఆగస్టు 08

### నెట్‌ఫ్లిక్స్

ఎస్ఈసీ ఫుట్‌బాల్ (ఇంగ్లీష్ సిరీస్) - ఆగస్టు 05
టైటాన్స్: ద రైజ్ ఆఫ్ హాలీవుడ్ (ఇంగ్లీష్ సిరీస్) - ఆగస్టు 05
వెన్స్ డే సీజన్ 2 పార్ట్ 1 (ఇంగ్లీష్ సిరీస్) - ఆగస్టు 06
ఓ ఎంథన్ బేబీ (తెలుగు డబ్బింగ్ మూవీ) - ఆగస్టు 08
స్టోలెన్: హీస్ట్ ఆఫ్ ద సెంచరీ (ఇంగ్లీష్ సినిమా) - ఆగస్టు 08
మ్యారీ మీ (ఇంగ్లీష్ మూవీ) - ఆగస్టు 10

### హాట్‌స్టార్

ఇండియాస్ బిగ్గెస్ట్ ఫుడీ (హిందీ రియాలిటీ షో) - ఆగస్టు 04
పరందు పో (తెలుగు డబ్బింగ్ సినిమా) - ఆగస్టు 05
లవ్ హర్ట్స్ (ఇంగ్లీష్ మూవీ) - ఆగస్టు 07
మిక్కీ 17 (ఇంగ్లీష్ సినిమా) - ఆగస్టు 07
సలకార్ (హిందీ సిరీస్) - ఆగస్టు 08

### జీ5

మోతెవరి లవ్ స్టోరీ (తెలుగు సిరీస్) - ఆగస్టు 08
మామన్ (తమిళ మూవీ) - ఆగస్టు 08
జరన్ (మరాఠీ సినిమా) - ఆగస్టు 08

### సోనీ లివ్

మయసభ (తెలుగు సిరీస్) - ఆగస్టు 07

### సన్ నెక్స్ట్

హెబ్బులి కట్ (కన్నడ సినిమా) - ఆగస్టు 08

### ఆపిల్ ప్లస్ టీవీ

ప్లాటోనిక్ సీజన్ 2 (ఇంగ్లీష్ సిరీస్) - ఆగస్టు 06

### ఎమ్ఎక్స్ ప్లేయర్

బిండియే కే బాహుబలి (హిందీ సిరీస్) - ఆగస్టు 08

### సైనా ప్లే

నడికర్ (తెలుగు డబ్బింగ్ సినిమా) - ఆగస్టు 08

### లయన్స్ గేట్ ప్లే

ప్రెట్టీ థింగ్ (ఇంగ్లీష్ మూవీ) - ఆగస్టు 08
బ్లాక్ మాఫియా సీజన్ 4 (ఇంగ్లీష్ సిరీస్) - ఆగస్టు 08

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఆగస్ట్ 8 2025




మాస్ మహారాజ రవితేజ, శ్రీలీల జంటగా నటించిన లేటెస్ట్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకత్వం వహించిన ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ 'ఓలే ఓలే' మాస్ సాంగ్ వచ్చేసింది. ఫుల్ ఎనర్జీ, ఫుల్ జోష్‌తో రవితేజ, శ్రీలీల మాస్ స్టెప్పులు అదరగొట్టారు.

**శ్రీకాకుళం జిల్లా మొత్తం...**

'శ్రీకాకుళం జిల్లా మొత్తం వెతికి తిరిగి పట్టుకున్నా యాడ నుంచి వచ్చావే చిలక గిలక మొలక' అంటూ ఉత్తరాంధ్ర స్లాంగ్‌లో సాగే లిరిక్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ పాటకు భాస్కర్ యాదవ్ దాసరి లిరిక్స్ అందించగా... భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందించారు. భీమ్స్ సిసిరోలియో, రోహిన్ సొర్రాట్ పాడారు. రవితేజ కెరీర్‌లో ఇది 75వ సినిమా. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ సాంగ్ 'తుమేరా లవర్' మాస్ ఆడియన్స్‌ను ఓ ఊపు ఊపేసింది. రవితేజ హిట్ మూవీ 'ఇడియట్'లోని 'చూపుల్తో గుచ్చి గుచ్చి చంపకే' పాటను రీమిక్స్ చేసి పాటను రూపొందించారు. దానికి మించేలా 'ఓలే ఓలే' సాంగ్ లిరిక్స్, మాస్ స్టెప్పులు అదిరిపోయాయి. శ్రీకాకుళం జిల్లా మొత్తం అంటూ ఉత్తరాంధ్ర యాసతో పాటు ఈలలు, చప్పట్లతో స్టెప్పులు వేయించేలా ఎంతో ఉత్సాహభరితంగా ఈ సాంగ్ సాగింది. మాస్ ఆడియన్స్‌కు ఫుల్ ట్రీట్ ఇచ్చేలా... రవితేజ, శ్రీలీల పోటాపోటీ డ్యాన్స్‌తో వేరే లెవల్‌కు తీసుకెళ్లారు.

మాస్ పండుగ కన్ఫర్మ్ రవితేజ, శ్రీలీల అంటేనే హిట్ జోడీ. వీరిద్దరి కాంబోలో వచ్చిన 'ధమాకా' బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించింది. ఇప్పుడు మళ్లీ ఇదే కాంబో రిపీట్ కావడంతో భారీ హైప్ క్రియేట్ అవుతోంది. మాస్ మహారాజ ఫ్యాన్స్‌తో పాటు ఆడియన్స్ మెచ్చే విధంగా దర్శకుడు భాను బోగవరపు 'మాస్ జాతర'ను మలుస్తున్నారు. పాటల విషయంలోనూ ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మాస్ రాజా వింటేజ్ వైబ్స్, కమర్షియల్ హంగులతో ఈ చిత్రంతో థియేటర్లలో మాస్ పండుగను తీసుకురాబోతున్నట్లు తెలుస్తోంది.

మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాల బ్యానర్స్‌పై వరుసగా ఘన విజయాలతో దూసుకెళ్తోన్న ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం ఆగస్ట్ 8 2025 | 6




# బర్త్‌డే స్పెషల్



టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా పట్ల అభిమానుల్లో ఉత్కంఠ రోజురోజుకూ పెరిగిపోతోంది. అంతర్జాతీయ స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుండటంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్ట్ నుంచి ఎలాంటి లీకులు బయటకు రాకుండా ఈ ప్రాజెక్ట్‌ను చిత్ర యూనిట్ అత్యంత రహస్యంగా నిర్వహిస్తోంది. ఆగస్ట్ 9న మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కానీ చిత్ర యూనిట్ మాత్రం ఈ సందర్భంలో కూడా ఎలాంటి బర్త్ డే గిఫ్టులు ఇచ్చేలా కనిపించడం లేదు.

రాజమౌళి సినిమా కోసం ఇంటర్నేషనల్ ప్రొడక్షన్ కంపెనీస్ భాగస్వామ్యం అయ్యేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని సమాచారం. దీంతో ఈ సినిమా డీలింగ్స్ పూర్తయ్యే వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ అప్‌డేట్ ఇవ్వకూడదని రాజమౌళి టీమ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. అలాగే ఇంటర్నేషనల్ ప్రమోషన్స్, ఆస్కార్ క్యాంపెనింగ్ ప్లాన్స్ కూడా ఉండటంతో ఇప్పుడు ఎలాంటి అప్‌డేట్ జోలికి పోవద్దని అనుకుంటున్నారట. 2027లో ఈ సినిమా రిలీజ్ అయ్యే అవకాశం ఉండడంతో... వచ్చే ఏడాది 2026 ఆగస్టులో ఓ సాలిడ్ ఫస్ట్ లుక్ లేదా గ్లింప్స్ లేదా టీజర్ రిలీజ్ చేసి హైప్ పెంచాలని భావిస్తున్నారట. ఈ విషయం తెలిసిన అభిమానులు ఇప్పుడు కాస్త డిజప్పాయింట్ అవుతున్నారు. మరికొందరు రాజమౌళి సినిమా అంటే వెయిట్ చేయాల్సిందేనని సర్ది చెప్పుకుంటున్నారు.

ఇదిలా ఉంటే రాజమౌళి గత చిత్రాలైన 'బాహుబలి' , 'ఆర్.ఆర్.ఆర్.' సినిమాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిపెట్టిన నేపథ్యంలో, ఈ సినిమాను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నారు. రూ.1000 కోట్లకు పైనే బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో రూ.100 కోట్ల ఖర్చుతో భారీ సెట్‌ను కూడా నిర్మిస్తున్నట్లు సమాచారం. అలాగే, ఆఫ్రికా, యూరప్‌లలో కూడా షూటింగ్ జరగనున్నట్లు తెలుస్తోంది. అయితే మహేష్ 50వ పుట్టినరోజు సందర్భంగా ఏదైనా అప్‌డేట్ ఇస్తే బాగుంటుందని ఘట్టమనేని అభిమానులు ఆశపడుతున్నారు. కనీసం లుక్ అన్న రివీల్ చేయాలని రిక్వెస్టులు పెడుతున్నారు. చూస్తుంటే దర్శకుడు రాజమౌళి... మహేష్ బాబు ఫ్యాన్స్‌ని సస్పెన్స్ తోనే చంపేలా ఉన్నాడని కామెంట్ చేసుకుంటున్నారు.. చూడాలి మరి ఏం జరుగుతుందో...

సూపర్? స్టార్? మహేశ్? బాబు – మాటల మాంత్రికుడు త్రివిక్రమ్? కాంబినేషన్?లో వచ్చిన సినిమా 'అతడు'. ఇది మహేశ్? కెరీర్?లోనే వన్? ఆఫ్? ది యాక్షన్? థ్రిల్లర్?గా నిలించింది.

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం


చాలా మంది చైల్డ్ యాక్టర్స్ హీరోలుగా, హీరోయిన్స్‌గా మారి సినిమాలు చేస్తున్నారు. ఎన్నో సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసిన అనికా సురేంద్రన్ ఇప్పుడు హీరోయిన్‌గా సినిమాలు చేస్తుంది. ఇప్పుడు తన అందంతో కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ ముద్దుగుమ్మ. నటి అనికా సురేంద్రన్ 2007లో మలయాళ చిత్రసీమలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా సినీ రంగప్రవేశం చేసింది. చాలా మంది చైల్డ్ యాక్టర్స్ హీరోలుగా, హీరోయిన్స్‌గా మారి సినిమాలు చేస్తున్నారు. ఎన్నో సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా సినిమాలు చేసిన అనికా సురేంద్రన్ ఇప్పుడు హీరోయిన్‌గా సినిమాలు చేస్తుంది. ఇప్పుడు తన అందంతో కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ ముద్దుగుమ్మ. నటి అనికా సురేంద్రన్ 2007లో మలయాళ చిత్రసీమలో చైల్డ్ ఆర్టిస్ట్ గా సినీ రంగప్రవేశం చేసింది. దీని తరువాత, ఆమె 2014 తమిళ చిత్రం మీని ఐందాల్‌లో అజిత్ కుమార్తెగా నటించింది. ఈ సినిమాలో తన క్యూట్ పర్ఫామెన్స్‌తో ఆకట్టుకుంది. ఈ సినిమా మంచి విజయం సాధించడంతో ఈ చిన్నదానికి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వాసం చిత్రంలోనూ అజిత్-నయనతార కూతురి పాత్రలో అనికా సురేంద్రన్ నటించిన తర్వాత, అభిమానులు ఆమెను కుట్టి నయన్ అని పిలుచుకోవడం ప్రారంభించారు. నటి అనికా సురేంద్రన్ అజిత్ కూతురేనని చాలా మంది తమిళప్రేక్షకులు అనుకున్నారు. ఇక ఇప్పుడు ఈ చిన్నది హీరోయిన్‌గా సినిమాలు చేస్తుంది. 18 ఏళ్లకు హీరోయిన్‌గా అవకాశాలు అందుకుంది. నటుడు హిప్హాప్ ఆది నటించిన తమిళ చిత్రం పిడి సర్‌లో ప్రధాన పాత్ర పోషించింది. ఈ సినిమా మంచి ఆదరణ పొందింది. ప్రస్తుతం ధనుష్ దర్శకత్వంలో రూపొందిన జాబిలమ్మ నీకు అంతకోపమ సినిమాలో అనికా సురేంద్రన్ కథానాయికగా నటించింది. తెలుగులో ఈ చిన్నది బుట్ట బొమ్మ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్న నటి అనికా సురేంద్రన్‌కి ఇన్‌స్టాగ్రామ్‌లో 2.6 మిలియన్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు.





ఢిల్లీలో పుట్టి... చెన్నైలో సెటిలైన బ్యూటీ యషికా ఆనంద్. ఫ్యాషన్ మోడల్, టీవీ నటిగా కెరీర్ ప్రారంభించిన ఈ పంజాబీ ఫ్యామిలీ నటి... 2016లో ధురువంగల్ పత్తినారు సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై ఎంట్రీ ఇచ్చింది. 2018లో అడల్ట్ కామెడీ, ఇరుట్టు అరైయిల్ మురట్టు సినిమాలతో క్రేజీ స్టార్ అయిన యషికా... 2019లో కఝుగు 2, జాంబీ సినిమాలతో పలకరించింది. అలాగే బిగ్‌బాస్ 3 తమిళ్ సిరీస్‌లో కూడా ఎంట్రీ ఇచ్చి... బుల్లితెరపై సందడి చేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీ ఖాతాలో ఉన్న మరో రెండు సినిమాలు ఇవన్ థాన్ ఉత్తమన్, రాజా భీమా షూటింగ్ దశలో ఉన్నాయి. నోటా సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమైన ఢిల్లీ బ్యూటీ యషికా ఆనంద్ తెలుగుతో పాటు తమిళ మూవీస్‌లోనూ నటించింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే యషిక ఎప్పటికప్పుడు ఫొటోస్ షేర్ చేస్తుంటుంది.



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన చిత్రం 'కింగ్‌డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. ప్రేక్షకులను మెప్పు పొందుతూ భారీ వసూళ్లను రాబడుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్‌గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 'కింగ్‌డమ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన సత్యదేవ్, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

'కింగ్‌డమ్' లాంటి భారీ సినిమాలో శివ అనే పవర్ ఫుల్ రోల్ చేశారు.. స్పందన ఎలా ఉంది?
ఇప్పటిదాకా ఈ సినిమాకి వచ్చినన్ని ఫోన్ కాల్స్ నాకు ఎప్పుడూ రాలేదు. మొదటి షో నుంచి అందరూ ఫోన్లు చేసి అభినందిస్తూనే ఉన్నారు. గౌతమ్ నాకు కింగ్‌డమ్ కథ చెప్పగానే ఎలాంటి లెక్కలు వేసుకోకుండా వెంటనే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాను. అంత నచ్చింది నాకు ఈ కథ. నా నమ్మకం నిజమై, ఇప్పుడు సినిమాకి ఇంతటి ఆదరణ లభిస్తుండటం సంతోషంగా ఉంది. బ్లఫ్ మాస్టర్ సినిమాకి నాకు పేరొచ్చింది కానీ, అది జనాల్లోకి వెళ్ళడానికి సమయం తీసుకుంది. భారీతనం, విజయ్ ఫ్యాన్ ఫాలోయింగ్ వంటి అంశాలు తోడై.. 'కింగ్‌డమ్' సినిమా తక్కువ సమయంలోనే ఎక్కువమందికి చేరువైంది. నేను చాలా చాలా సంతోషంగా ఉన్నాను.

శివ పాత్ర మీ దగ్గరకు ఎలా వచ్చింది?
శివ పాత్ర కోసం మొదట గౌతమ్ నా పేరే రాసుకున్నారట. కానీ, ఏవో కారణాల వల్ల నన్ను సంప్రదించలేదు. మధ్యలో వేరే నటులతో కూడా చేద్దామనుకున్నారు. సరిగ్గా షూటింగ్ కి వెళ్ళడానికి కొద్దిరోజుల ముందు గౌతమ్ నన్ను కలిసి ఈ కథ చెప్పారు. కథ నాకు విపరీతంగా నచ్చి, వెంటనే సినిమా చేస్తున్నాని చెప్పాను. అప్పుడు గౌతమ్ 'శివ పాత్ర కోసం నేను మొదట ఎవరి పేరు రాసుకున్నానో.. వాళ్ళతోనే చేస్తుండటం సంతోషంగా ఉంది' అని చెప్పారు. 'మనం తినే ప్రతి మెతుకు మీద మన పేరు రాసి ఉంటుంది' అంటారు కదా.. అలాగే ఏ పాత్ర ఎవరు చేయాలనేది కూడా రాసి పెట్టి ఉంటుందేమో అనిపించింది.

ఈ సినిమాలో మీ యాక్షన్ సీన్స్ కి అద్భుతమైన స్పందన రావడం ఎలా అనిపించింది?
ఎప్పుడైనా యాక్షన్ సీన్ ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వాలంటే దాని వెనుక బలమైన ఎమోషన్ ఉండాలని నేను నమ్ముతాము. ఇందులో అలాంటి ఎమోషన్ ఉంది కాబట్టే.. నా యాక్షన్ సీన్స్ కి అంత మంచి స్పందన వస్తోంది.

ఈ చిత్రంలో మీకు ఛాలెంజింగ్ గా అనిపించిన సీన్ ఏంటి?
విజయ్ నా తమ్ముడు అని తెలిసిన తర్వాత జైల్లో మా ఇద్దరి మధ్య సంభాషణ జరుగుతుంది. తమ్ముడంటే మనసులో ఎంతో ప్రేమ ఉన్నా.. పైకి మాత్రం అది పూర్తిగా చూపించకూడదు. ఎందుకంటే తమ్ముడు 'నాతో ఉండిపోతాను' అంటాడనే భయం నాలో ఉంటుంది. అసలు గౌతమ్ నా పాత్రను రాసిన తీరే అద్భుతంగా ఉంది. ఓ వైపు తమ్ముడు, మరోవైపు దివి ప్రజలు, ఇంకో వైపు ఒక నిజం తెలుసు కానీ ఎవరికీ చెప్పలేడు. ఇలా ఆ పాత్ర చుట్టూ ఎంతో ఎమోషన్ ఉంది. అందుకే డ్రామా అంతలా పండింది. సినిమాలో ఫిజికల్ గా ఛాలెంజింగ్ అనిపించిన సీన్ మాత్రం ప్రీ క్లయిమాక్స్ ఎపిసోడ్. ఇప్పుడు ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ చూశాక.. ఆ కష్టమంతా మరిచిపోయాను.

సినిమాలో ఉన్న హైలైట్స్ లో బోట్ సీక్వెన్స్ కూడా ఒకటి.. దాని గురించి చెబుతారా?
ఆ సీక్వెన్స్ కోసం కూడా చాలా కష్టపడ్డాము. నిజానికి నాకు బోట్ డ్రైవ్ చేయడం రాదు. కానీ, నన్ను నమ్మి విజయ్ బోట్ లో కూర్చోవాలి. ఆ నీటి ప్రవాహానికి తగ్గట్టుగా దానిని నడపాలి. కుడి వైపుకి తిప్పితే ఎడమ వైపుకి వెళ్తుంది.. ఎడమ వైపుకి తిప్పితే కుడి వైపుకి వెళ్తుంది. మొదట చాలా భయం వేసింది. ఆ సీక్వెన్స్ చిత్రీకరణ సమయంలో కొన్ని ప్రమాదాల నుంచి కూడా బయటపడ్డాము. ఓసారి చెట్ల కొమ్మల్లోకి వెళ్ళిపోయాము, మరోసారి చెట్టు మీద పడబోయింది. దాంతో బాగా ప్రాక్టీస్ చేసిన తర్వాత ఆ బోట్ నడిపాను.

మురుగన్ పాత్ర పోషించిన వెంకటేష్ గురించి?
ఈ సినిమాలో విజయ్ కి, నాకు ఎంతో పేరు వచ్చిందో వెంకటేష్ కి కూడా అంత పేరు వచ్చింది. అద్భుతంగా నటించాడు. షూటింగ్ సమయంలోనే బాగా నటిస్తున్నాడని మేమందరం అనుకున్నాం. ఇప్పుడు ప్రేక్షకులు కూడా అదే మాట చెప్తున్నారు. ఒక కొత్త నటుడికి ఇంత పేరు రావడం మామూలు విషయం కాదు.

**సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా లీడ్ రోల్స్ లో జీ స్టూడియోస్ , ప్రెర్నా అరోరా ఎస్ కే గీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ పై నిర్మిస్తున్న మోస్ట్ అవైటెడ్ మైథికల్ సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'జటాధర' ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు మేకర్స్. భారతీయ పురాణాల్ని అద్భుతమైన గ్రాఫిక్స్‌తో బ్లెండ్ చేస్తూ, విజువల్ వండర్ గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.**



పోస్టర్ అద్భుతంగా వుంది. మానవాళి %జం% దైవత్వం, శాపం %జం% శక్తి మధ్య సంగ్రామానికి చిహ్నంగా నిలిచింది. మెరుపుల మధ్య ఆకాశాన్ని చీల్చుకుంటూ త్రిశూలం దూసుకెళ్తుంటే, సుధీర్ బాబు యుద్ధానికి సిద్ధమవుతాడు. అతని వెనుక ఉగ్ర శివుడి రూపం కనిపిస్తుంది. ఈ ఫస్ట్ సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచింది.

టీజర్ ఆగస్ట్ 8, 2025న వస్తోంది.

ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహిస్తున్నారు. వరల్డ్ క్లాస్ గ్రాఫిక్స్, ఏఐ-ఎన్‌హాన్స్‌డ్ స్టోరీటెల్లింగ్, గొప్ప స్క్రీన్‌ప్లే తో సిమిమా విజువల్ గ్రాండియర్ గా వుండబోతుంది. మ్యూజిక్ జీ మ్యూజిక్ కో మ్యూజిక్ లో రూపొందుతోంది. సినిమా ఏడాదిలోనే పాన్ ఇండియా విడుదలకు సిద్ధమవుతోంది.

జీ స్టూడియోస్ ఇప్పటికే ఎన్నో విభిన్న కథలతో ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్టు ను జీ స్టూడియోస్ సీబీవో ఉమేష్ కుమార్ బన్సల్ ఆయన విజన్, స్పెషల్ కాన్సెప్ట్‌ల మీద ఆసక్తి, ఈ సినిమాని ప్రత్యేకంగా నిలిపేలా చేస్తోంది.

ప్రెర్నా అరోరాకి ఇది జీ స్టూడియోస్‌తో రెండవ భారీ ప్రాజెక్ట్. ఇంతకుముందు "రుస్తమ్"తో పని చేశారు. "టాయిలెట్: ఏక్ ప్రేమ్ కథ", "ప్యాడ్‌మ్యాన్", "పరి", "బట్టి గుల్ మీటర్ చాలు" వంటి అవార్డు విన్నింగ్ సినిమాలను కూడా నిర్మించారు.

జటాధర సినిమాను ఉమేష్ కుమార్ బన్సల, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రెర్నా అరోరా, శిల్పా సింగాల్, నిఖిల్ నందా కలిసి నిర్మిస్తున్నారు. సహ నిర్మాతలుగా అక్షయ్ కేజ్రీవాల్, కుసుమ్ అరోరా ఉండగా, దివ్య విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్.

జటాధర ప్రేక్షకులు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది.

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం



సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మించిన క్రేజీ పాన్ ఇండియా యాక్షన్ మూవీ 'కూలీ'. కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమిర్ ఖాన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతి హాసన్ ముఖ్య పాత్రల్లో కనిపిస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ఆసియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఆగస్టు 14న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ & ప్రెస్ మీట్ నిర్వహించారు.

కింగ్ నాగార్జున మాట్లాడుతూ..."నిన్నేపెళ్లాడతా' చేసిన తర్వాత 'అన్నమయ్య' చేస్తుంటే.. 'ఇప్పుడెందుకు ఇలాంటి కథ' అని కొందరు నిరుత్సాహ పరిచే ప్రయత్నం చేశారు. అయితే నాకు కొత్తదనం ఇష్టం. సెట్‌కు వెళ్లాక బోర్ కొట్టకూడదంటే డిఫరెంట్ పాత్రలు చేయాలి. ఆ ప్రయత్నంతోనే ఇంతకాలం పని చేశాను. కొన్ని దెబ్బలు తిన్నా. మంచి మంచి విజయాలూ అందుకున్నాను. ఒకరోజు లోకేశ్ నన్ను కలిసి 'మీరు విలన్‌గా చేస్తానంటే మీకో కథ చెబుతా. లేదంటే కాసిన్ని సినిమా కబుర్లు చెప్పి టీ తాగి వెళ్లిపోతా' అన్నారు. లోకేష్ 'ఖైదీ,' విక్రమ్ నా ఫేవరట్ ఫిలిమ్స్. ఆ సినిమాలు చూసిన తర్వాత ఎప్పటికైనా ఈ దర్శకుడితో పనిచేయాలని బలంగా అనుకున్నా. 'కూలీ' కథ చెప్పిన తర్వాత నాకు చాలా నచ్చింది. 'రజనీ సర్ ఈ కథ ఒప్పుకొన్నారా' అని అడిగా. ఎందుకంటే ఈ కథలో 'సైమన్' పాత్ర కథలో ఆల్ మోస్ట్ హీరోలాంటిది. లోకేష్ హీరో విలన్స్ ని ఈక్వెల్ గా చూపిస్తాడు. నా కెరీర్‌లో మొదటిసారి లోకేశ్ కథ చెబుతుంటే రికార్డు చేసుకున్నా. ఇంటికి వెళ్లాక మళ్లీ మళ్లీ విన్నా. నాకు అనిపించిన కొన్ని మార్పులు చెప్పా. మరొకరైతే, ఈజీగా తీసుకుంటారు. కానీ, నేను చెప్పిన విషయాలు పరిగణనలోకి తీసుకుని 'సైమన్' పాత్రను లోకేశ్ తీర్చిదిద్దిన విధానం నాకు నచ్చింది. రజనీ సర్ చెప్పినట్లు ఎప్పుడూ మంచి వాళ్లగానే సినిమాలో నటిస్తే బాగుండదు కదా (నవ్వుతూ). వైజాగ్‌లో మా ఫస్ట్ షూట్ జరిగింది. రెండో రోజు షూటింగ్ సందర్భంగా రికార్డు చేసిన వీడియో సోషల్‌మీడియాలో లీకై వైరల్ అయింది. అది సీన్ చూసి 'మనుషులు ఇంత ఈవిల్‌గా ఉంటారా?' అని లోకేష్ ని అడిగాను. ఇంతకంటే ఈవిల్‌గా ఉంటారని చెప్పారు. మీలో లోపల కూడా ఒక ఈవిల్ ఉన్నారని చెప్పారు. క్యారెక్టర్ పెర్ఫార్మెన్స్ కి అది కాంప్లీమెంట్‌గా తీసుకున్నాను. ఈ సినిమాను నిర్మించిన సన్ పిక్చర్స్ ఖర్చు చేయడానికి ఏమాత్రం వెనకడుగు వేయదు. కానీ, వాళ్లు ఇచ్చిన బడ్జెట్‌లో రూ.5కోట్లు మిగిల్చి మరీ లోకేశ్ సినిమా పూర్తి చేశాడు. షూట్ సమయంలో ఆరు కెమెరాలతో పనిచేస్తాడు. చాలా వరకూ సన్నివేశాలు సింగిల్ టేక్‌లో ఓకే అయిపోయేవి. సినిమా కట్ వెర్షన్ చూసి డబ్బింగ్ చెబుతుంటే ఇంత బాగా నటించామా? అనిపించింది. నాకు మూవీలో నెగెటివ్ రోల్ ఇచ్చినా ఈ పాత్ర చేసిన అనుభూతి పాజిటివ్‌గా ఉంది. సత్యరాజ్, శ్రుతిహాసన్, సౌబిన్, ఉపేంద్ర అందరూ చాలా అద్భుతంగా నటించారు. ఈ షూటింగ్ సమయంలో రజనీ సర్ స్వయంగా వచ్చి నన్ను కలిసి మాట్లాడారు. అది ఆయన గొప్పదనం. నన్ను కలిసినప్పుడు కొద్దిసేపు అలాగే చూస్తూ ఉండిపోయారు. 'మీరు ఇలా ఉన్నారని తెలిస్తే మన సినిమాలో నాగార్జున వద్దని లోకేశ్‌కు చెప్పేవాడిని'అని అన్నారు. (నవ్వుతూ) ఆయనతో కూర్చొని మాట్లాడటం అద్భుతం. ఆయన యాక్టింగ్, స్టైల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇన్నేళ్ల తర్వాత, ఇన్ని సినిమాలు చేసినా కూడా రజనీ సర్ పక్కకు వెళ్లి డైలాగ్స్ ప్రాక్టీస్ చేస్తారు. ఇంకా కొత్తగా చేసేందుకు ప్రయత్నిస్తారు. థాయ్‌లాండ్‌లో 17 రోజుల పాటు రాత్రి పూట యాక్షన్ సీక్వెన్స్ తీశాం. దాదాపు 350మందికి పైగా చాలా కష్టపడ్డాం. చివరి రోజు మొత్తం అందరినీ రజనీ సర్ పిలిచి తలో ఒక ప్యాకెట్ ఇచ్చి ఇంటికి వెళ్లేటప్పుడు పిల్లలకు ఏమైనా తీసుకెళ్లండి అన్నారు. అంత మంచి హృదయం ఉన్న వ్యక్తి ఆయన. ఆయన కలిసి పని చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్. ఇక అనిరుధ్ మ్యూజిక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వరుసగా హిట్స్ ఇస్తూనే ఉన్నాడు. ఇందులో బ్యాగ్రౌండ్ స్కోర్ అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమాలో పని చేసిన అందరికీ థాంక్ యూ. ఇది నాకు చాలా పాజిటివ్ ఎక్స్పీరియన్స్ ఇచ్చిన సినిమా. చాలా న్యూ ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. ఈ సినిమా చేస్తూ ఒక బెటర్ యాక్టర్ గా ఫీల్ అయ్యాను. ఈ సినిమా చాలా పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను'అన్నారు

సూపర్ స్టార్ రజనీకాంత్ మాట్లాడుతూ.. తెలుగు సినిమా ప్రేక్షకులకు. నమస్కారం నేను ఇండస్ట్రీకి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. కూలీ నా డైమండ్ జూబ్లీ పిక్చర్. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ సూపర్ హిట్స్. ఇంకొక గొప్ప విషయం ఏంటంటే, ఇందులో పలువు స్టార్స్ నటించారు. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్‌తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్‌లతో పాటు అమిర్‌ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. సౌత్ ఫిలిమ్స్ ఆయన ఫస్ట్ టైం యాక్ట్ చేస్తున్నారు. ముఖ్యంగా నాగార్జున గారు ఇందులో విలన్‌గా చేస్తున్నారు. 'కూలీ' సబ్జెక్ట్ విన్న వింటనే సైమన్ పాత్ర నేనే చేయాలన్న ఆసక్తి కలిగింది. ఆ పాత్ర ఎవరు చేస్తారా? అని ఎదురుచూశా. ఎందుకంటే చాలా స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్నెళ్ల పాటు వెతికాం. ఈ పాత్ర గురించి ఒక యాక్టర్ తో ఆరుసార్లు సిటింగ్ అయింది. ఆయన్ని ఎలాగైనా ఒప్పిస్తాను అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే షాక్ అయ్యాను. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి హ్యాపీగా అనిపించింది. నాగార్జున గారు డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు ఆ అవసరం లేదు. ఎప్పుడూ మంచివాడిగానే చేయాలా? అని ఆయన సైమన్ పాత్రకు ఒప్పుకొని ఉంటారు. మేమిద్దరం 33 ఏళ్ల కిందట ఒక సినిమా చేశాం. అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉన్నారు. ఇంకా యంగ్ గా కనిపిస్తున్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది. నాగార్జున గారితో పని చేస్తుండగా 'మీ ఆరోగ్య రహస్యం ఏంటి' అని అడిగాను. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, స్విమ్మింగ్, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. మా నాన్న నుంచి వచ్చిన జీన్స్ కూడా ఒక కారణం. దాంతో పాటు, నా నాన్న నాకో సలహా ఇచ్చారు. 'బయట విషయాలు తలలోకి ఎక్కించుకోవద్ద'ని చెప్పారు' అని నాగార్జున గారు నాతో చెప్పారు. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్‌లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది. బాషా-ఆంటోనీ ఎలాగో.. కూలీ-సైమన్ అలా ఉంటుంది. సైమన్‌గా నా నాగార్జున అదరగొట్టేశారు. అనిరుధ్ రవిచంద్రన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. సినిమా గొప్పగా ఆడాలని మీరు అందరూ ఆదరరించాలని కోరుకుంటున్నాను'అన్నారు.

డైరెక్టర్ లోకేష్ కనకరాజు మాట్లాడుతూ... ఎంత పెద్ద ప్రాజెక్ట్ ని నాకు ఇచ్చిన మా ప్రొడ్యూసర్స్ కి థాంక్యూ. నన్ను ఈ ప్రాజెక్టులో బిలీవ్ చేసిన రజనీ సార్ కి థాంక్ యూ. అమీర్ ఖాన్ గారు సత్యరాజ్ గారు సౌబిన్ గారు ఉపేంద్ర గారికి థాంక్ యూ నాగార్జున గారిని ఈ సినిమాకి కన్విన్స్ చేయడం అనేది నాకు పెద్ద ఛాలెంజ్. దాదాపు 7 నరేషన్స్ ఇచ్చాను. ఫైనల్ గా ఆయన ఒప్పుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఈ సినిమాలో ఎంత అద్భుతంగా నటించారో మీరే చూడబోతున్నారు. అందరికీ థాంక్యూ సో మచ్.'అన్నారు.

శృతిహాసన్ మాట్లాడుతూ... ఈ సినిమా నాకు చాలా స్పెషల్. ఈ క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ లోకేష్‌కి థాంక్యూ. నా క్యారెక్టర్ వెరీ స్పెషల్. రజనీకాంత్ గారితో వర్క్ చేస్తానని నేను ఎప్పుడూ ఊహించలేదు కూడా. ఈ సినిమాలో అవకాశం రావడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. నాగార్జున గారు ఫెంటాస్టిక్.



సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం ఆగస్ట్ 8 2025


ఈ రోజుల్లో హీరోలు ఒక్కో సినిమా కోసం మూడు నాలుగేళ్లు తీసుకున్నారంటే అర్థం ఉంది.. కానీ ఇక్కడో హీరోయిన్ మాత్రం ఒక్క సినిమా కోసమే నాలుగేళ్ళు ఇచ్చారు.. ఇంకా చెప్పాలంటే ఐదేళ్లుగా స్క్రీన్ మీద కనిపించలేదు. ఇప్పుడు ఆశలన్నీ ఆ ఒక్క సినిమాపైనే పెట్టుకున్నారు.. ఆరేళ్లలో 2 సినిమాలతో రాబోతున్నారు. ఇంతకీ ఎవరా హీరోయిన్..?2018లో సవ్యసాచితో ఇండస్ట్రీకి పరిచయమై.. వెంటనే అఖిల్‌తో మిస్టర్ మజ్ను సినిమా చేసారు నిధి అగర్వాల్. ఈ రెండూ ఫ్లాపైనా కూడా ఇస్మార్ట్ శంకర్‌తో అమ్మడి రేంజ్ మారిపోయింది. ఈ సినిమా తర్వాత వరసగా ఆఫర్స్ వస్తాయనుకున్నా కూడా ఎందుకో బాగా స్లో అయిపోయారు నిధి. మధ్య హీరో అనే సినిమా చేసినా.. పెద్దగా వర్కవుట్ అవ్వలేదు. ఇస్మార్ట్ శంకర్ తర్వాత తమిళ ఇండస్ట్రీపై ఫోకస్ చేసారు నిధి అగర్వాల్. అక్కడ ఆమెకు గుడి కట్టేంత ఫాలోయింగ్ కూడా వచ్చేసింది. అయితే కోరుకున్న విజయాలు మాత్రం రాలేదు. అలాగని తెలుగును పట్టించుకోలేదని కాదు.. ఇక్కడ ఆమె కమిటైన సినిమాలు అలా ఉన్నాయి. ఒకటి పవన్ కళ్యాణ్.. మరోటి ప్రభాస్ సినిమాలు కావడంతో ఆమె చేతుల్లో ఏం లేకుండా పోయింది. పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమాలో హీరోయిన్‌గా ఆమె పాత్ర మేరకు నటించి ప్రేక్షకులను మెప్పించారు. ఒక్కటి రెండూ కాదు.. కెరీర్‌లో ప్రైమ్ పీరియడ్ నాలుగేళ్లు రాసిచ్చేసింది ఈ బ్యూటీ. ఈ సినిమాతో తను పడిన కష్టానికి ప్రతిఫలం దక్కుతుందని నమ్మకంగా చెప్తున్నారు నిధి.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం ఆగస్ట్ 8 2025





హాట్ బ్యూటీ అమైరా దస్తూర్ చేసినవి కొన్ని సినిమాలైనా, ఆమెకు తన అందాల ఆరబోతకు ఎలాంటి క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చేసే బోల్డ్ షోకు ఆమె ఫ్యాన్స్ ఉక్కిరిబిక్కిరి అవుతుంటారు. ఇక తాజాగా వల లాంటి డ్రెస్‌లో హాట్ పోజులిచ్చిన అమైరా, కుర్రకారు మనసుల్ని తన అందాల వలలో పడేస్తోంది. ఇప్పటికే తెలుగు, హిందీ, తమిళ భాషల్లో పలు చిత్రాలలో నటించింది అమైరా దస్తూర్. తెలుగులో ఆమె 'మనసుకు నచ్చింది', 'రాజుగాడు' చిత్రాలలో హీరోయిన్‌గా నటించింది. మొదటి సినిమాలో సందీప్‌కిషన్ హీరోకాగా, రెండో దానిలో రాజ్ తరుణ్. విశేషం ఏమంటే ఈ రెండు సినిమాలను మహిళా దర్శకులే తెరకెక్కించారు. మంజుల ఘట్టమనేని 'మనసుకు నచ్చింది' చిత్రాన్ని రూపొందించగా, జర్నలిస్ట్ టర్న్డ్ డైరెక్టర్ సంజనారెడ్డి 'రాజుగాడు'ను తీశారు. మోడల్ గా, యాక్టర్ గా దేశవ్యాప్తం గుర్తింపు సంపాదించుకున్న అమైర దస్తూర్ ఇప్పుడు పంజాబీ భాషలోకి అడుగుపెడుతోంది. జెస్సీ గిల్ హీరోగా, అమర్ హుందాల్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'పుర్టీలా' సినిమాలో అమైర దస్తూర్ నటిస్తోంది. ఈ తరం యువత మనోభావాలకు దగ్గరగా ఉండే న్యూ ఏజ్ మూవీ ఇదని అమైరా తెలిపింది. ఈ తరహా సినిమాలో నటించాలనే కోరిక ఎప్పటి నుండో ఉందని, కానీ ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో అనే భయం ఉండేదని, అయితే ఇప్పుడు విభిన్నమైన చిత్రాలు రావడం మొదలైన తర్వాత ధైర్యంతో ఈ ప్రాజెక్ట్‌ను టేకప్ చేశానని ఆమె తెలిపింది. అమైరా ఎంట్రీతో ఆ చిత్ర బృందం కూడా హర్షాన్ని వ్యక్తం చేస్తోంది. అమైరా దస్తూర్.. నీ సెక్సీ ఫిగర్ అదుర్స్! సూపర్ స్టార్ మహేష్ బాబు అక్క మంజుల డైరెక్షన్‌లో 'మనసుకి నచ్చింది' అనే సినిమా వచ్చింది. గుర్తొచ్చిందా.. ఆ సినిమాలోని హీరోయిన్ అమైరా దస్తూర్. ఆ తర్వాత క్యూట్ హీరో 'రాజ్ తరుణ్'తో 'రాజుగాడు' చిత్రంలో నటించింది. ఇంకా టాలీవుడ్ హిట్ మూవీ 'ప్రస్థానం' హిందీ రీమేక్‌లో తన యాక్షన్‌కి మంచి మార్కులే పడ్డాయి. ఇంకా 'రాజుగాడు' హిందీ రీమేక్ 'పిల్ఫర్ సింగ్'లో కూడా తనే చేస్తుందన్నమాట.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





మెహబూబా చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది నేహా శెట్టి. అంతకుముందు ఓ కన్నడ సినిమా చేసింది నేహా. అయితే నేహాకి సరైన బ్లాక్ బస్టర్ వచ్చింది మాత్రం డీజే టిల్లుతోనే. ఈ సినిమాలో రాధికగా నేహా ఇచ్చిన పెర్ఫామెన్స్, ఆరబోసిన అందాలకి కుర్రాళ్లు ఫిదా అయిపోయారు. మోత మోగించిన టిల్లు బ్యూటీ.. నేహా శెట్టి ఫొటోలు అబ్బో గతేడాది రెండు చిత్రాలతో ఆడియన్స్ ముందుకు వచ్చింది నేహా శెట్టి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా మంచి విజయం సాధించింది. తర్వాత టిల్లు స్క్వేర్ చిత్రంలో ఓ కేమియో చేసింది నేహా. ఇది కూడా బాక్సాఫీస్ దగ్గర భారీ బ్లాక్ బస్టర్ అయింది. అయితే ఇప్పటివరకూ నేహా తన కొత్త చిత్రాన్ని అయితే ప్రకటించలేదు. తాజాగా లెహంగాలో అందాలు ఆరబోస్తూ కొన్ని ఫొటోలు పోస్ట్ చేసింది. వీటిపై ఓ లుక్కేద్దాం. మోత మోగించిన టిల్లు బ్యూటీ.. నేహా శెట్టి ఫొటోలు అబ్బో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





రాశి సింగ్, ఒక భారతీయ నటి. భారతదేశంలోని ఛత్తీస్‌గఢ్‌లోని భిలాయ్‌లో జన్మించారు. రాశి సింగ్ ఇప్పటివరకు తెలుగు సినిమా వ్యాపారంలో, టాలీవుడ్‌లోని వినోద పరిశ్రమలో పనిచేశారు. ఆమె తొలి చిత్రం శశి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఫుల్ ఫాలోయింగ్‌లో, స్వింగ్‌లో ఉన్న కథానాయికగా తెల్లటి చీరకట్టుకుని అభిమానులను ఆకట్టుకుంది. నడుముకు సన్నటి చైన్‌ను వడ్డానంగా ధరించి నాభి అందాలతో రెచ్చగొడుతుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఆగస్ట్ 8 2025


టెక్నాలజీ మనకు సాయం చేయాలని గానీ, దానితో జీవితాలు నాశనం చేయకూడదని హీరోయిన్ ప్రజ్ఞా నగ్రా ఆవేదన వ్యక్తం చేశారు. 'లగ్గం' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఆమెపై ఎవరో సృష్టించిన ఓ ఫేక్ వీడియో సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అయింది. అంతేకాదు, ఎక్స్ వేదికగానూ ఆమె పేరు ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఈ క్రమంలో ప్రజ్ఞా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. "అది ఎప్పటికీ నిజం కాదు. ఇదంతా ఓ పీడ కల అయితే బాగుండనిపిస్తోంది.  ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో ఓ చెత్త వీడియో సృష్టించి, దాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. వరుసగా వస్తున్న ఆలోచనల నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నా. ఇలాంటి క్లిష్ట సమయాల్లో నాకు అండగా నిలిచిన వారికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. నాలాగా మరో ఏ అమ్మాయికి జరగకూడదని ప్రార్థిస్తున్నా. ఇలాంటి వాటి విషయంలో దయచేసి అందరూ జాగ్రత్తగా ఉండండి" అని ఎక్స్ వేదికగా స్పందించింది. దీనిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ, సైబరాబాద్ పోలీస్, సైబర్ దోస్త్, మహారాష్ట్ర సైబర్ పోలీసులను ట్యాగ్ చేసింది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఆగస్ట్ 8 2025 

ఆషికా రంగనాథ్ ఒక భారతీయ నటి. పి. మహేష్‌బాబు దర్శకత్వం వహించిన రొమాంటిక్ కామెడీ క్రేజీ బాయ్‌లో ఆమె శాండల్‌వుడ్‌లోకి అడుగుపెట్టింది. కన్నడ నాట 2016 హీరోయిన్‌గా తన ప్రయాణాన్ని మొదలు పెట్టిన ఆషిక రంగనాథ్.. ఇప్పటి వరకూ అక్కడ 10 సినిమాల వరకూ చేసింది. నందమూరి హీరో కల్యాణ్ రామ్ హీరోగా వస్తున్నా అమిగోస్  సినిమా ద్వారా ఈ బ్యూటీ తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ వయ్యారి అనూషా రంగనాథ్ అక్క కూడా ఉంది. ఈమె కూడా నటిగా పని చేస్తుంది. తుమకూరులోని బిషప్ సార్గెంట్ స్కూల్‌లో చదువుకుంది. జ్యోతి నివాస్ కాలేజీలో ప్రీ-ఇన్ కోసం బెంగళూరుకు వెళ్లింది. అక్కడ ఆమె క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీ కోసం ఆడిషన్ చేసింది, మిస్ ఫ్రెష్ ఫేస్ 2014 రన్నరప్‌గా నిలిచింది. ఫ్రీస్టైల్, బెల్లీ, వెస్ట్రన్‌తో సహా వివిధ డ్యాన్స్ స్టైల్స్ కూడా శిక్షణ పొందింది ఈ ముద్దుగుమ్మ. అక్కడ ఆమె క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీ కోసం ఆడిషన్ చేసింది, మిస్ ఫ్రెష్ ఫేస్ 2014 రన్నరప్‌గా నిలిచింది. ఫ్రీస్టైల్, బెల్లీ మరియు వెస్ట్రన్‌తో సహా వివిధ డ్యాన్స్ స్టైల్స్ కూడా శిక్షణ పొందింది ఈ ముద్దుగుమ్మ. దర్శకుడు పి. మహేష్‌బాబు క్లీన్ అండ్ క్లియర్ ఫ్రెష్ ఫేస్ బెంగుళూరు పోటీలో ఆమెను చూసి క్రేజీ బాయ్ మూవీలో కథానాయకిగా అవకాశం ఇచ్చారు. ద్వారా కథానాయకిగా ఉత్తమ డెబ్యూ యాక్ట్రెస్ అవార్డుకు ఎంపికైంది. తర్వాత కొన్ని చిత్రాల్లో నటించింది. 2023లో అమిగోస్ చిత్రంలో హీరోయిన్?గా తెలుగు తెరకు పరిచయం అయింది. గత ఏడాది నా సామీ రంగ చిత్రంలో కనిపించింది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం ఆగస్ట్ 8 2025





కేరళ నుంచి టాలీవుడ్‌కు దిగుమతి అయిన ముద్దుగుమ్మల్లో ఐశ్వర్య మీనన్ ఒకరు. తక్కువ సమయంలోనే తన అందం, అభినయంతో కుర్రాళ్లకు గిలిగింతలు పెడుతున్నారు ఐశ్వర్య. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా చేసిన ఫోటోషూట్ వైరల్ అవుతోంది. ఐశ్వర్య కుటుంబం కేరళకు చెందినదే అయినా తమిళనాడులోని ఈరోడ్‌కు వలస వెళ్లింది. దీంతో ఆమె బాల్యం అక్కడే గడిచింది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బీటెక్ చేశారు ఐశ్వర్య మీనన్. సినిమాలపై ఆసక్తితో అవకాశాల కోసం ప్రయత్నించిన ఆమె తొలుత కోలీవుడ్‌లో అడుగుపెట్టారు. 2012లో కాదలిల్ సోదప్పువదు ఎప్పాడిలో నటించిన ఐశ్వర్య మీనన్ .. అనంతరం థియా వేలై సెయ్యానుమ్ కుమారు, యాపిల్ పెన్నె, వీర, తమిజ్ పదమ్ 2, నాన్ సిరిత్తల్, వేగం తదితర చిత్రాల్లో ఆకట్టుకున్నారు. 2023లో నిఖిల్ హీరోగా వచ్చిన స్పై చిత్రంతో తెలుగువారిని పలకరించారు ఐశ్వర్య . ఈ సినిమాలో గ్లామర్‌తో పాటు సీక్రెట్ ఏజెంట్‌గా ఫైట్స్ ఇరగదీసింది. అనంతరం ఆర్ఎక్స్ 100 ఫేమ్ కార్తికేయ నటించిన భజే వాయు వేగం సినిమాలో హీరోయిన్‌గా నటించారు ఐశ్వర్య. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. టాలీవుడ్‌లో అవకాశాలు రాకపోవడంతో తమిళ్, మలయాళ చిత్రాలపై ఫోకస్ పెట్టింది ఐశ్వర్య మీనన్.

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం ఆగస్ట్ 8 2025










నేటి దినపత్రిక

# సూర్య చిత్ర

www.suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం




రాశి సింగ్